ప్రకాశం జిల్లా                                                                                                                    తేదీ:*03.10.2025*

గంజాయి మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు

ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ స్లీపర్ డాగ్ రాక్సీతో పార్సెల్ సర్వీసులలో విస్తృత తనిఖీలు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఒంగోలు టౌన్ లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, నిషేధిత వస్తువులు, గంజాయి/మాదకద్రవ్యాలను గుర్తించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన స్లీపర్ డాగ్ రాక్సీ కూడా పోలీస్ పక్కన నిలిచింది.

పోలీసులు ఒంగోలు పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్లలో తనిఖీలను నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలోని పార్సెల్ కేంద్రాలను సమగ్రంగా పరిశీలించి, అనుమానాస్పదంగా పార్సెల్ ఇచ్చే లేదా తీసుకుంటున్న వ్యక్తులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేశారు.

ఈ చర్యల ద్వారా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మరియు నియమాలను ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

ప్రయాణికులు మరియు పార్సెల్ వినియోగదారులు, తమ సరుకులు సురక్షితంగా మరియు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో తెలుసుకోవడం ద్వారా పోలీసులు చేపడుతున్న చర్యల్లో సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిరంతర నిఘా మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

గంజాయి మరియు మాదకద్రవ్యాలు మరియు నిషేదిత వస్తువులు, సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ *1972*, డయల్ *112*, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ *9121102266* కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు.





